మా అక్షరాలు - నిజాల నిప్పుకణికలు

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి : 5 పేజీలు - 8
సంచిక : 175 వెల - రూ 5:00

Email: prajamantalu@gmail.com www.prajamantalu.com ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnag Medak,Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yad




# కబ్జాకోరుల నుంచి చెరువుల విముక్తి

- ప్రభుత్వంలోని వ్యక్తుల అక్రమ నిర్మాణాలూ కూల్చివేస్తాం.
- చెరువుల జోలికి వెళితే భరతం పడతాం
- విలాసాల కోసం తటాకాల్లో అక్రమార్కుల ఫామ్‌హౌస్‌లు
- వారి నుంచి చెరువులను విముక్తి చేయాలనుకున్నాం
- ఎంత ఒత్తిడి ఉన్నా వెనక్కి తగ్గేది లేదు సీఎం రేవంత్




హైదరాబాద్, (ప్రజా మంటలు): శ్రీకృష్ణ భగవానుడి బోధన అనుసారం చెరువులను కాపాడేందుకు అక్రమ నిర్మాణాలు కూలగొడుతున్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. తమపై ఎంత ఒత్తిడి ఉన్నా వెనక్కి తగ్గకుండా ముందుకు సాగుతున్నామని చెప్పారు. హైదరాబాద్ మహానగరంలో చెరువులను చెరబట్టిన వారిపై ఉక్కుపాదం మోపుతున్నామని వెల్లడించారుయ కోకాపేట్ అక్షయ పాత్ర ఫౌండేషన్ సమీపంలో హరే కృష్ణ హెరిటేజ్ టవర్ ఆధ్వర్యంలో అనంత శేష స్థాపన ఉత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. చెరువులు మనవాళికి జీవనాధారమన్న రేవంత్ రెడ్డి, కొందరు శ్రీమంతులు వాటిలో ఫామ్‌హౌజ్‌లు నిర్మించారని అసహనం వ్యక్తం చేశారు. అక్రమార్కుల నుంచి చెరువులను విముక్తి చేస్తామని స్పష్టం చేశారు. హైదరాబాద్‌ను రక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు. ప్రభుత్వంలో ఉన్న వ్యక్తులు అక్రమ నిర్మాణాలు చేసినా కూల్చివేస్తామని స్పష్టం చేశారు. అక్రమ నిర్మాణాలు చేసిన వ్యక్తులు ప్రభుత్వాన్ని ప్రభావితం చేసిన స్థాయిలో ఉండొచ్చని అన్నారు. ప్రకృతి సంపదను విధ్వంసం చేస్తే అది మనమీద కక్ష కడుతుందని పేర్కొన్నారు. విద్యా, వైద్యం కాంగ్రెస్ ప్రభుత్వ ప్రాధాన్యతనిస్తుందని రేవంత్ రెడ్డి తెలిపారు. భవిష్యత్ తరాలకు ఉపయోగపడేలా ధ్యాన కేంద్రాన్ని నిర్మిస్తున్నారని నిర్వాహకులను సీఎం రేవంత్ రెడ్డి ప్రశంసించారు. ధ్యాన కేంద్రం ప్రారంభోత్సవానికి రావడం అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. స్థలదాతలను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానన్నారు. సమాజంలో వ్యక్తులకు స్ఫూర్తినిచ్చేలా హెరిటేజ్ టవర్ నిర్మాణం జరగాలని ఆశాభావం వ్యక్తం చేశారు. హెరిటేజ్ టవర్ నిర్మాణం 36 నుంచి 42 నెలల్లో పూర్తవుతుందని ఆశిస్తున్నామన్నారు. హెరిటేజ్ టవర్ ప్రారంభోత్సవానికి తనను ఆహ్వానించాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణకు కోకాపేట్ ఆర్థికక్షేత్రం అని అభివర్ణించారు. హెరిటేజ్ టవర్ నిర్మాణానికి అగర్వాల్ ఆరు ఎకరాలు భూదానం చేశారని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. అక్షయపాత్ర ఫౌండేషన్ ద్వారా 22 లక్షల స్కూళ్లకు భోజనం అందిస్తున్నారన్నారు. రాష్ట్రంలో ఉన్న చెరువులు అన్యాక్రాంతం కాకుండా సీఎం చేస్తున్నారని కొనియాడారు. రేవంత్‌రెడ్డి చేస్తున్న గొప్ప కార్యక్రమానికి పెద్దల ఆశీర్వాదాలు ఉండాలి అని శ్రీధర్‌బాబు అకాంక్షించారు. హెరిటేజ్ టవర్ నిర్మాణానికి అగర్వాల్ ఆరు ఎకరాలు భూదానం చేశారని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. అక్షయపాత్ర ఫౌండేషన్ ద్వారా 22 లక్షల స్కూళ్లకు భోజనం అందిస్తున్నారన్నారు. రాష్ట్రంలో ఉన్న చెరువులు అన్యాక్రాంతం కాకుండా సీఎం చేస్తున్నారని కొనియాడారు. రేవంత్?రెడ్డి చేస్తున్న గొప్ప కార్యక్రమానికి పెద్దల ఆశీర్వాదాలు ఉండాలి అని శ్రీధర్ బాబు అకాంక్షించారు.

## కూల్చివేతలపై ప్రభుత్వానికి హైడ్రా నివేదిక

- ఇప్పటి వరకు 18 ప్రాంతాల్లో 166 అక్రమ నిర్మాణాలను కూల్చివేసినట్లు వెల్లడి
- తద్వారా 43 ఎకరాల 94 గుంటల భూమి కబ్జాదారుల నుంచి ప్రభుత్వ ఆధీనంలోకి..
- అక్రమ నిర్మాణాలు చేపట్టిన వారిలో పలువురు రాజకీయ, సినీ, క్రీడా ప్రముఖులు

హైదరాబాద్, (ప్రజా మంటలు): రాష్ట్ర రాజధానిలో సంచలనంగా మారిన హైడ్రా, అక్రమార్కుల గుండెల్లో వణుకు పుట్టిస్తోంది. చెరువులు, కుంటలు, నాలాలు, పార్కు స్థలాలను కబ్జా చేసిన వారిపై కన్నెర్ర చేస్తూ అక్రమ నిర్మాణాలను నేలకూలుస్తోంది. ఈ క్రమంలో జూన్ 27 నంచి ఆగస్టు 24 వరకు కూల్చివేతలకు సంబంధించిన నివేదిక ను హైడ్రా కమిషనర్ రంగనాథ్ ప్రభుత్వానికి సమర్పించారు. ఇప్పటి వరకు 18 ప్రాంతాల్లో 166 అక్రమ నిర్మాణాలను కూల్చివేసినట్లు హైడ్రా వెల్లడించింది. తద్వారా కబ్జాదారుల నుంచి 43 ఎకరాల 94 గుంటల ప్రభుత్వ స్థలాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ప్రభుత్వానికి వివరించింది. చెరువుల ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లతో పాటు పార్కు స్థలలాను ఆక్రమించి నిర్మాణాలు చేపట్టిన వారిలో పలువురు రాజకీయ, సినీ, క్రీడా ప్రముఖులున్నట్లు హైడ్రా ప్రభుత్వానికి నివేదించింది. చింతల్ చెరువులో స్థానిక బీఆర్ఎస్ నాయకుడు రత్నాకరం సాయిరాజు అక్రమంగా నిర్మించిన 54 నిర్మాణాలను కూల్చివేసి 3 ఎకరాల 5 గుంటల స్థలాన్ని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపింది. అలాగే నందగిరి హిల్స్‌కు సంబంధించి కాంగ్రెస్ ఎమ్మెల్యే దానం నాగేందర్ మద్దతుతో ఆక్రమించిన పార్క్ స్థలంలోని 18 గుంటల భూమిని కూడా స్వాధీనం చేసుకున్నట్లు హైడ్రా వివరించింది. బహదూర్‌పురా ఎంఐఎం ఎమ్మెల్యే మహ్మద్ ముబిన్, ఎంఐఎం ఎమ్మెల్సీ మిరాజ్ రెహమత్ బేగ్ రాజేంద్రనగర్‌లోని బుమ్ రూఖ్‌దౌలా చెరువులో అక్రమంగా నిర్మించిన రెండు ఐదస్తుల భవనాలు, ఒకటి రెండస్తుల భవనంతోపాటు మరో భవనాన్ని కూల్చివేశామని హైడ్రా స్పష్టం చేసింది.

ఇక్కడ మొత్తం 45 అక్రమ నిర్మాణాలు కూల్చివేసి 12 ఎకరాల ప్రభుత్వ భూమిని కాపాడినట్లు హైడ్రా ప్రభుత్వానికి తెలిపింది. ఇక గండిపేట ఎఫ్‌టీఎల్ పరిధిలోని ఖానాపూర్, చిలుకూరు వద్ద కాంగ్రెస్ పార్టీకి చెందిన పల్లం రాజు సోదరుడు పల్లం ఆనంద్, కావేరి సీడ్స్ యజమాని జీవీ భాస్కర్ రావు, మంథని నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసిన సునీల్ రెడ్డి, ప్రోకబడ్డీ యజమాని అనుపమలు ఆక్రమంగా నిర్మించిన 8 భవనాలు, 14 తాత్కాలిక షెడ్లు, 4 ప్రహారీలను కూల్చివేసినట్లు హైడ్రా వివరించింది

ఖానాపూర్, చిలుకూరు వద్ద గండిపేట ఎఫ్‌టీఎల్‌లోని 14 ఎకరాల 80 గుంటల స్థలాన్ని స్వాధీనం చేసుకున్నట్లు హైడ్రా పేర్కొంది. అలాగే మాదాపూర్‌లోని తమ్మిడికుంట చెరువులో అక్రమంగా నిర్మించిన ప్రముఖ సినీనటుడు అక్కినేని నాగార్జునకు చెందిన ఎన్ కన్వెన్షన్‌కు సంబంధించిన 2 నిర్మాణాలను కూల్చివేసినట్లు హైడ్రా తెలిపింది. ఇక్కడ 4 ఎకరాల 9 గుంటల భూమి స్వాధీనం చేసుకున్నట్లు ప్రభుత్వానికి ఇచ్చిన నివేదికలో హైడ్రా పేర్కొంది. ఫిల్మ్‌నగర్ హౌసింగ్ సొసైటీ ప్రాంతంలో పార్కు స్థలాన్ని ఆక్రమించి నిర్మించిన నిర్మాణాన్ని కూల్చివేసి 16 గుంటలు స్వాధీనం చేసుకున్నామని హైడ్రా తెలిపింది. అలాగే మన్సూరాబాద్‌లో 2 గుంటలు, ఎంపీ ఎమ్మెల్యే కాలనీలో 6 గుంటలు, బంజారాహిల్స్ మిథిలా నగర్‌లో ఎకరా 4 గుంటలు, ఫిల్మ్‌నగర్‌లోని బీజేఆర్‌నగర్‌లో నాలాపై అక్రమంగా నిర్మించిన స్లాబ్‌ను కూల్చి వేసి 5 ఎకరాలు, గాజులరామారం మహాదేవపురం వద్ద ఒక గుంట స్వాధీనం చేసుకున్నట్లు హైడ్రా తెలిపింది. అలాగే గాజుల రామారాం భూదేవిహిల్స్‌లో ఎకరం ఒక గుంట, అమీర్‌పేటలో గుంట, చందానగర్ ఈర్ల చెరువులో అక్రమంగా నిర్మిస్తున్న మూడంతస్తుల భవనం ఒకటి, నాలుగు అంతస్తుల భవనం రెండింటిని కూల్చివేసి 16 గుంటల స్థలాన్ని స్వాధీనం చేసుకున్నట్లు హైడ్రా తెలిపింది. బాచుపల్లి ఎర్రకుంటలో 29 గుంటలు, బోడుప్పల్ రెవెన్యూ భూమిలో 3 గుంటలు స్వాధీనం చేసుకున్నట్లు హైడ్రా కమిషనర్ రంగనాథ్ ప్రభుత్వానికి నివేదించారు.

# డ్రగ్స్ నుంచి యువతను రక్షించేందుకు ఎంతో కృషి చేస్తున్నాం

- తెలంగాణ ప్రభుత్వ మార్గంలోనే బ్రహ్మ కుమారీస్ నడుస్తున్నారు
- నా కార్యాచరణను ప్రజలు గమనిస్తూనే ఉన్నారు: సీఎం రేవంత్

హైదరాబాద్, (ప్రజా మంటలు): తన కార్యాచరణను ప్రజలు గమనిస్తూనే ఉన్నారని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. డ్రగ్స్ నుంచి యువతను రక్షించేందుకు ఎంతో కృషి చేస్తున్నామని, రైతులను రుణ విముక్తులను చేసేందుకు శాయశక్తులా ప్రయత్నిస్తున్నామని ఆయన పునరుద్ఘాటించారు. ఒకే విడతలో రైతులకు రూ.31 వేల కోట్ల రుణాలు మాఫీ చేస్తున్నామని, దేశంలో ఒకేసారి ఇంత మొత్తంలో రుణమాఫీ చేసిన రాష్ట్రం మరొకటి లేదని వ్యాఖ్యానించారు.తెలంగాణ ప్రభుత్వ మార్గంలోనే బ్రహ్మ కుమారీస్ నడుస్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. తుమ్మల నాగేశ్వరరావు 22 ఏళ్ల క్రితం మౌంట్ అబూ సందర్శించారని, వారి సూచనల మేరకు ఇక్కడ ఈ శాంతి సరోవర్ ప్రారంభమైందని ఆయన తెలిపారు. రాష్ట్రంలో చార్మినార్, గోల్కొండ, శంషాబాద్ ఎయిర్‌పోర్టు ఉన్నట్టే బ్రహ్మకుమారీలు కూడా ఉన్నారని చెప్పుకోవాలని సీఎం వ్యాఖ్యానించారు. తెలంగాణ ప్రభుత్వ మార్గంలోనే బ్రహ్మ కుమారీస్ నడుస్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. తుమ్మల నాగేశ్వరరావు 22 ఏళ్ల క్రితం మౌంట్ అబూ సందర్శించారని, వారి సూచనల మేరకు ఇక్కడ ఈ శాంతి సరోవర్ ప్రారంభమైందని ఆయన తెలిపారు. రాష్ట్రంలో చార్మినార్, గోల్కొండ, శంషాబాద్ ఎయిర్‌పోర్టు ఉన్నట్టే బ్రహ్మకుమారీలు కూడా ఉన్నారని చెప్పుకోవాలని సీఎం వ్యాఖ్యానించారు.గచ్చిబౌలిలో నిర్వహించిన బ్రహ్మ కుమారీస్ ద్విదశాబ్ది కార్యక్రమంలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. తన కార్యాచరణను ప్రజలు గమనిస్తూనే ఉన్నారని ఆయన స్పష్టం చేశారు. డ్రగ్స్ నుంచి యువతను రక్షించేందుకు ఎంతో కృషి చేస్తున్నామని, రైతులను రుణ విముక్తులను చేసేందుకు శాయశక్తులా ప్రయత్నిస్తున్నామని తెలిపారు. ఒకే విడతలో రైతులకు రూ.31 వేల కోట్లు రుణాలు మాఫీ చేస్తున్నామని, దేశంలో ఒకేసారి ఇంత మొత్తంలో రైతులకు రుణమాఫీ చేసిన రాష్ట్రం మరొకటి లేదని వ్యాఖ్యానించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎజెండాకు, బ్రహ్మకుమారిల ఎజెండా ఆదర్శంగా ఉందని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. బ్రహ్మ కుమారీస్ కూడా డ్రగ్స్ నిర్మూలనకు ప్రయత్నించటం సంతోషకరమని, రైతుల



ఆత్మహత్యలు తగ్గించేందుకు కూడా బ్రహ్మ కుమారీస్ కృషి చేస్తున్నారని సీఎం హర్షం వ్యక్తం చేశారు. యువతలో నైపుణ్యాలు పెంచేందుకు స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నామని, ఆనంద్ మహీంద్రను ఛైర్మన్‌గా నియమించి యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ప్రారంభించబోతున్నట్లు తెలిపారు. బ్రహ్మకుమారీస్ సంస్థకు తమ ప్రభుత్వం అన్ని రకాలుగా అండగా ఉంటుందని సీఎం హామీ ఇచ్చారు. మరో రెండు సంవత్సరాల్లో శాంతి సరోవర్ లీజు ముగియనుందని తమ దృష్టికి వచ్చిందని, తెలంగాణ ప్రభుత్వం శాంతి సరోవర్ లీజును రెన్యువల్ చేయడమే కాకుండా అన్ని రకాలుగా తోడుంటుందని స్పష్టం చేశారు.

## గాజుల చ్కెతన్యశ్రీ కి మున్నూరు కాపు అవార్డు
## గోల్డ్ మెడల్, నగదు ప్రధానం



సికింద్రాబాద్ ఆగస్టు 25 (ప్రజామంటలు): విద్యార్థులను ప్రోత్సహించడానికి తెలంగాణ రాష్ట్ర మునూరు కాపు విద్యార్థి వసతి గృహం ట్రస్టు ఆధ్వర్యంలో పదవ తరగతిలో మెరిట్ స్టూడెంట్స్ కు అవార్డ్స్ తో పాటు నగదు బహుమతి అందజేశారు. సికింద్రాబాద్ సీతాఫల్మండి కి చెందిన గాజుల చ్కెతన్యశ్రీ పదవ తరగతిలో మెరిట్ మార్క్స్ సాధించినందుకు తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు విద్యార్థి వసతి గృహం ట్రస్ట్ బోర్డ్ ఆర్గనైజర్ విద్యార్థిని గాజుల చ్కెతన్యశ్రీ కి గోల్డ్ మెడల్ తో పాటు చెక్కును అందజేశారు. ఇలాంటి కార్యక్రమాన్ని చేపట్టి మున్నూరు కాపు విద్యార్థులను ప్రోత్సహిస్తున్న మున్నూరు కాపు సంఘం నాయకులకు చ్కెతన్య శ్రీ కుటుంబ సభ్యులు మున్నూరు చందు, లాయర్ సంగీత, గాజుల ఉదతేజ లు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు విద్యార్థి వసతి గృహం ట్రస్టు బోర్డు నాయకులు పాల్గొన్నారు.

## ప్రజా నాడి




# రేడియో శ్రోతలకు ఘన సన్మానం

## మదర్ ఫౌండేషన్ అధ్యక్షులు మోటె చిరంజీవి

ఎల్కతుర్తి ఆగస్టు 25 ప్రజా మంటలు

మదర్ ఫౌండేషన్ సేవలు అభినందనీయం కుసుమ లింగమూర్తి

ఈ ఆధునిక కాలంలో రేడియో విని ఆనందించేటువంటి శ్రోతలు ఉండటం అభినందనీయమని మదర్ ఫౌండేషన్ అధ్యక్షులు మోటె చిరంజీవి అన్నారు. ఈ సందర్భంగా వరంగల్ కాశిబుగ్గలోని మదర్ ఫౌండేషన్ కార్యాలయంలో మదర్ థెరిసా జయంతి సందర్భంగా రేడియో శ్రోతలను కార్యక్రమ ముఖ్య అతిథి మదర్ ఫౌండేషన్ అధ్యక్షులు మోటె చిరంజీవి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ గత 15 సంవత్సరాల నుండి వివిధ రంగాలలో ప్రతిభ కనబరిచినటువంటి వారికి అనేక అవార్డులు ఇస్తూ ప్రోత్సహిస్తున్నటువంటి ఏకైక స్వచ్ఛంద సంస్థ మదర్ ఫౌండేషన్ అని అన్నారు. ఈ సంవత్సరం మదర్ థెరీసా జయంతి సందర్భంగా శ్రోతలను సన్మానించడం జరిగిందని, వివిధ ప్రాంతాల నుంచి,వివిధ జిల్లాల నుంచి కూడా శ్రోతలు వచ్చి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారని తెలిపారు. మదర్ ఫౌండేషన్ సంగీత,సాహిత్య,సామాజిక, స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులకు, డాక్టర్లకు,లాయర్లకు, సినీ కళాకారులకు, వివిధ స్వచ్ఛంద సంస్థల సేవా ప్రతినిధులకు అనేక అవార్డులు ఇస్తూ ప్రోత్సహిస్తుందని అన్నారు.గత 40 సంవత్సరాల నుండి ఇప్పటికీ కూడా రేడియో నే వింటూ ఆ కార్యక్రమాలకు వారి యొక్క అభిప్రాయాలను ఉత్తరాల ద్వారా తెలుపుతూ వారి స్వ భిమానాన్ని చాటుతున్నటువంటి రేడియో శ్రోతలు ఉండడం, కొన్ని సంవత్సరాల కిందటే వారు ఒక అసోసియేషన్ గా ఏర్పడడం గర్వించదగ్గ విషయమని అన్నారు. ఈ



కార్యక్రమంలో విశిష్ట అతిథి అలయన్స్ క్లబ్ సౌత్ ఇండియా మల్టిపుల్ జాయింట్ సెక్రెటరీ మరియు ఇంటర్నేషనల్ కమిటీ చైర్మన్ కుసుమ లింగమూర్తి మాట్లాడుతూ మదర్ ఫౌండేషన్ సేవలు అద్భుతమని అన్నారు. ఆకాశవాణి పై మక్కువతో ఒక శ్రోత తన చేతి పైన ఆకాశవాణి పచ్చబొట్టు వేసుకోవడం కూడా గర్వించదగ్గ విషయమని అన్నారు. వీరిని గుర్తించి సన్మానించినటువంటి మదర్ ఫౌండేషన్ అధ్యక్షులు మోటె చిరంజీవిని అభినందించారు. ఈ కార్యక్రమంలో మదర్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి తులసి, రేడియో శ్రోతల సంఘం అధ్యక్షులు గోనె రవి,ప్రధాన కార్యదర్శి అమరేందర్,శ్రోతలు దాసి రామచంద్రం,గట్ల వెంకటేష్, గంగు మహేందర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.



## పద్మారావు నగర్ పార్కులో బోనాల జాతర

సికింద్రాబాద్ ఆగస్టు 25 (ప్రజామంటలు):
సికింద్రాబాద్ పద్మారావు నగర్ పార్కులోని వనదేవత ఆలయంలో ఆదివారం ఘనంగా అమ్మవారి బోనాల జాతర నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి సన్నిధానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వందలాది మందికి అమ్మవారి అన్న ప్రసాదాలు వితరణ చేశారు. కార్యక్రమంలో తలసాని మహేష్ యాదవ్, ముక్కా శ్రీనివాస్, కుర్మ లక్ష్మీపతి, సుధాకర్ రెడ్డి, ఎల్ వెంకటేశం రాజు, ఏసూరి మహేష్, సురేష్, వెంకటరమణ, నాగులపల్లి మల్లేశం, హరి చారి, శ్రీనివాస్, రవి పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వధించిన వేలేరు మండల కాంగ్రెస్ యువనాయకులు



వేలేరు ఆగస్ట 25 (ప్రజామంటలు):
వేలేరు మండలం ఉప్పరపల్లి గ్రామానికి చెందిన జీనుకల రాములు ప్రధామ పుత్రుడు జీనుకల ప్రవీణ్ సంగీత వివాహ రీసెప్షన్ కి హాజరు ఐయి నూతన వధూవరులను ఆశీర్వధించిన వేలేరు మండల యూత్ కాంగ్రెస్ అభ్యర్థి అత్తెన రాజేందర్, కడియం యువసేన మండల అధ్యక్షులు పిండి అనుదీప్, మరియు కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు జుర్రు.శ్రీకాంత్, పాషా, తూముల ప్రశాంత్ ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## జీవితంపై విరక్తి చెంది ఆత్మ హత్య చేసుకున్న యువకుడు

ఇబ్రహీంపట్నం ఆగస్ట 25 (ప్రజామంటలు):



ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని కేశవపూర్ గ్రామానికి చెందిన లక్కం గంగ లక్ష్మి యొక్క చిన్న కుమారుడైన లక్కం రాకేష్ వయసు 16 సంవత్సరాలు, అనునతడు ఇబ్రహీంపట్నం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు, కాలేజీకి సరిగా వెళ్లక చదవక చెడు తిరుగులు చెడు స్నేహితులతో తిరుగుతుండగా తన తల్లి అనేకసార్లు మందలించినది, అయితే గత వారం రోజుల నుండి కాలేజీకి వెళ్లక ఇంటి వద్దనే ఉంటూ స్నేహితులతో చెడు తిరుగుళ్ళు తిరుగుతుండగా తన తల్లి నిన్న అనగా శనివారం తేదీ 24-8-2024 రోజున మధ్యాహ్నం 12 గంటల సమయంలో మీ నాన్నగారు గల్ఫ్ దేశంలో మీకోసం కష్టపడుతున్నాడు, నీవు ఇక్కడ సరిగా చదువుకోక చెడు స్నేహితులతో సోపతి పట్టి చెడు తిరుగులు తిరుగుతున్నావు అని మందలించినందుకు రాకేష్ చదువు సరిగా చదవక తీవ్ర మానసిక ఒత్తిడి గురై జీవితంపై విరక్తి చెంది ఏదో పురుగుల మందు తాగి ఆత్మహత్య ప్రయత్నం చేసుకొనగా, తన తల్లి గమనించి చికిత్స నిమిత్తం మెట్టుపల్లి లోని లక్ష్మీనివాస్ హాస్పిటల్కు తరలించగా డాక్టర్ గారు చూసి పరిస్థితి విషమంగా ఉందని మెరుగైన చికిత్స నిమిత్తం నిజాంబాద్ తీసుకెళ్లమనగా, నిజాంబాద్ తీసుకెళ్తుండగా, సాయంత్రం అందాజ 7 గంటల సమయంలో మార్గమధ్యంలో మరణించినాడు అని తన తల్లి లక్కం గంగ లక్ష్మి ఫిర్యాదు ఇవ్వగా ఇబ్రహీంపట్నం ఎస్సై అనిల్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నామని తెలిపారు.

## ఎల్కతుర్తి మండల రౌడీషీటర్లకు సత్ప్రవర్తనతో మెదలాలని సూచన ఎస్సై గోదారి రాజకుమార్

ఎల్కతుర్తి ఆగస్టు 25 ప్రజా మంటలు



ఎల్కాతుర్తి మండలంలోని రౌడీ షీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలి.. ఎస్సై .. ఎల్కతుర్తి.. రౌడీ షీటర్లు ప్రవర్తనతో మెలగాలని ఎస్సై గోదరి రాజకుమార్ అన్నారు. ఆదివారం స్థానిక పోలీస్ స్టేషన్లో రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. గతంలో తెలిసో తెలియకో తప్పులు చేసి రౌడీషీటర్లుగా ఉన్నారని, ఇకనుండి అయిన సత్ప్రవర్తనతో మెలిగి ప్రజలతో మంచిగా ఉండాలని హితవు పలికారు. ఇకముందు ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినట్లు తెలిసినట్లయితే కఠినమైన చర్యలు తప్పవని రాజ్ కుమార్ హెచ్చరించారు ఆయన వెంట హెడ్ కాన్సేబుల్ విటల్ బక్కన్న రాజు తదితర కానిస్టేబుల్ పాల్గొన్నారు.



## దామెర గ్రామం రాజరాజేశ్వర స్వామి ఆలయ కమిటీ ఎన్నిక

ఎల్కతుర్తి ఆగస్టు 25 ప్రజా మంటలు
ఎల్కతుర్తి మండలం దామెర గ్రామ శ్రీ రాజరాజేశ్వర ఆలయ నూతన కమిటీ ఎన్నిక కొమ్మిడి లచ్చిరెడ్డి అధ్యక్షుడుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయనని,ఆలయ అభివృద్ధి కి కృషి చేస్తానని అన్నారు. ఉపాధ్యక్షులు చల్ల నరేందర్ రెడ్డి,మద్దె రాములు,ప్రధాన కార్యదర్శి బొప్పారాజు సురేందర్ రావు,కోశాధికారిగా కొమ్మిడి వెంకన్న,భజన మండలి గుర్రపు శ్రీనివాస్, ప్రచార కార్యదర్శి మంతుర్తి కొమురయ్య యాదవ్,ఆడిటర్ చల్ల ప్రతాప్ రెడ్డి కార్యవర్గ సభ్యులు ఎన్నుకున్నారు.

## వివాహిత ఆత్మహత్య

జగిత్యాల ఆగస్ట 25 (ప్రజామంటలు):



బూరుగుపల్లి గ్రామనికి చెందిన ఎర్రం లక్ష్మి(45) బూరుగుపల్లి అను ఆమె గత ఐదు సంవత్సరాల నుండి కాలేయంలో గడ్డ పుట్టి అట్టి నొప్పితో బాధపడుతూ ఉండేది హాస్పిటల్లో చూయించిన అట్టి నొప్పి తక్కువ కాకపోవడంతో గత ఐదు రోజులుగా తీవ్ర నొప్పితో బాధపడుతూ జీవితం పై విరక్తి చెంది తన ఇంటిలోని పైకప్పు కు గల ఐరన్ బొగ్గు కు చీర తో ఉరివేసుకొని చనిపోయినది. తనకు ఒక కుమారుడు ఒక కుమార్తె కలదు. మృతురాలి భర్త ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుగుచున్నది అని గంగుల మహేష్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ధర్మపురి తెలిపారు.

## యూపిఎస్ అంటేనే యూస్ లెస్ పెన్షన్ స్కీం

### కొనుగోలు పెన్షన్ పథకం మాకొద్దు- టి.ఎస్.సి.పి.ఎస్.ఈ.యు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు మ్యాన పవన్ కుమార్

జగిత్యాల ఆగస్ట్ 25 (ప్రజామంటలు):
కేంద్ర ప్రభుత్వం శనివారం రోజున జరిగిన కేబినెట్ సమావేశంలో భాగస్వామ్య పెన్షన్ పథకం (సీపీఎస్) స్థానంలో కొత్తగా యూనిఫైడ్ పెన్షన్ పథకం (యూపీఎస్) అమలు చేయాలని నిర్ణయం తీసుకోవడాన్ని పూర్తిగా వ్యతిరేస్తున్నామని వెంటనే పాత పెన్షన్ పునరుద్ధరణ చెయ్యాలని తెలంగాణ రాష్ట్ర కంట్రీబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మ్యాన పవన్ కుమార్ ఆదివారం జగిత్యాలలో పత్రిక ప్రకటన విడుదల చేసారుఈ సందర్భంగా మాట్లాడుతూ.... 25 సంవత్సరాల సర్వీసు పూర్తి చేసిన ఉద్యోగులకు 50% పెన్షన్ గ్యారంటీ చేస్తున్నట్లు, సర్వీసులో మరణించిన ఉద్యోగుల కుటుంబాలకు 60% ఫ్యామిలీ పెన్షన్ ఇస్తామని ప్రకటించినప్పటికీ చందాతో కూడిన పెన్షన్ పథకాన్ని రద్దు చేసే విషయాన్ని ప్రస్తావించకపోవటం ద్వారా ఉద్యోగి దాచుకున్న డబ్బుల నుండే పెన్షన్ ఇవ్వడం అంటే ఉద్యోగి తనకు హక్కుగా రావాల్సిన పెన్షన్ ను డబ్బులతో కొనుకోలు చేసినట్లు అవుతుందని వెంటనే ఏలాంటి చందా చెల్లించకుండానే 1970 సెంట్రల్ సివిల్ సర్వీసెస్ రూల్స్ ప్రకారం ప్రభుత్వ ఉద్యోగికి 50% పెన్షన్ ఇచ్చే పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలి యూ పి ఎస్ అంటే ఏకీకృత పెన్షన్ స్కీం కాదని యూస్ లెస్ పెన్షన్ స్కీం అని భావిస్తున్నమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గంగాధరి మహేష్ ,సర్వ సతీశ్,గొల్లపల్లి మహేష్ గౌడ్, బోగ శ్రీనివాస్, జనార్దన్, వీరబత్తిని శ్రీనివాస్, బండారి సతీశ్, మాచర్ల మహేష్, సిర్ర శ్రీనివాస్, విజయ్, రాజేశం, శంకర్, రవి, రాము తదితరులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్

గొల్లపల్లి ఆగస్ట్ 25 (ప్రజామంటలు):
గొల్లపెల్లి మండల కేంద్రానికి చెందిన సీనియర్ పాత్రికేయులు కట్ట శ్రీనివాస్ నడుముకి శస్త్ర చికిత్స జరుగగా వారిని పరామర్శించి అనంతరం ముస్కు శ్యాంసుందర్ రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించిన ప్రభుత్వ విప్ ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఎం.ఎల్.సి. జీవన్ రెడ్డి. వారి వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు భీమా సంతోష్, పట్టణ అధ్యక్షులు నేరెళ్ల మహేష్ కొండ వెంకటేష్ గౌడ్ గురిజాల బుచ్చి రెడ్డి రాజారావు రామ్ ముస్కు శ్రీనివాస్ రెడ్డి రాపల్లి గంగన్న యూత్ కాంగ్రెస్ నాయకులు ఓర్సు విజయ్ ఆవుల ప్రవీణ్ యాదవ్, నల్ల విక్రమ్ రెడ్డి, తాండ్ర పవన్, తుడుం నవీన్ మరియు తదితరులు ఉన్నారు.



## డివిజన్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షుల నియామకం

కరీంనగర్ ఆగస్ట 25 (ప్రజామంటలు):
కరీంనగర్ పట్టణ పరిధిలోని కోతి రాంపూర్ 9వ డివిజన్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా అల్లం కనక లక్ష్మి, 10వ డివిజన్ అధ్యక్షురాలుగా శ్రీమతి బూర్ల అంజలి లను నియమిస్తూ నేడు జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్య ప్రసన్నా రెడ్డి జారీచేసిన నియామక పత్రాలను ఆయా డివిజన్లకు చెంది పలువురు మహిళా నేతల సమక్షంలో మాజీ కార్పొరేటర్ కాంగ్రెస్ పడిశెట్టి భూమయ్య, డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని చంద్రయ్య గౌడ్ అందజేయడం జరిగింది. తన నియామకానికి సహకరించిన జిల్లాకు చెందిన రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, మానకొండూరు ఎమ్మెల్యే కరీంనగర్ డిసిసి అధ్యక్షులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మరియు జిల్లా కాంగ్రెస్ నాయకత్వానికి నూతనంగా నియమితులైన మహిళా నేతలు కృతజ్ఞతలు తెలియజేయడంతోపాటు తనకు అప్పగించిన ఈ బాధ్యత పట్ల పూర్తి విశ్వాసం విధేయత చూపుతానని తెలిపినారు.

## యుపిఎస్ పేరుతో మరో నాటకం ఒపిఎస్ సాధనే లక్ష్యం

### టిఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ రావు



జనగామ ఆగస్ట 25 (ప్రజామంటలు):
కంట్రిబ్యూటరీ పెన్షన్ పథకం రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయమని అనేక సంవత్సరాలుగా డిమాండ్ చేస్తుంటే ,యుపిఎస్ ను అమలు చేస్తామని మరో కొత్త నాటకానికి కేంద్ర ప్రభుత్వం తెరలేపిందని టి ఎస్ యు టి ఎఫ్ జనగామ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ రావు విమర్శించారు. జనగామ జిల్లా కేంద్రంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల శ్రీనివాస రావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో చంద్రశేఖర్ రావు మాట్లాడుతూ.... భారత రాజ్యాంగంలో పొందు పరచిన సోషలిస్టు విధానం, కార్మికవర్గ పోరాటాల ఫలితంగా భారత ప్రభుత్వం అనుసరించిన సంక్షేమరాజ్య భావనలో భాగంగా ఉద్యోగులకు ఉద్యోగభద్రత, పెన్షన్, గ్రాట్యుటీ మొదలైన సౌకర్యాలు ప్రభుత్వాలు కల్పించవలసి వచ్చింది. 1990 నుండి అనుసరిస్తున్న నూతన ఆర్థిక విధానాల పుణ్యాన ఆ విధానాల నుండి వైదొలగిన కారణంగా నేడు కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ నియామకాలు, సిపిఎస్ లాంటివి అమలౌతున్నాయన్నారు. దానిలో భాగంగా 2004లో వాజపాయ్ నేతృత్వంలోని ఎన్ డి ఎ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఎన్.పి.ఎస్ ను ప్రవేశ పెట్టింది. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్నేత రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం సిపిఎస్ ను తెచ్చింది. 2004 సార్వత్రిక ఎన్నికలలో బీజేపీ అధికారం కోల్పోయి, ఏర్పడిన యుపిఎ1 ప్రభుత్వం వామపక్షాల మద్దతు కారణంగా సిపిఎస్ కు చట్టబద్ధత కల్పించలేక పోయింది. 2009లో ఏర్పడ్డ యుపిఎ-2 ప్రభుత్వం 2013లో బిజెపి మద్దతుతో పిఎఫ్ఆర్డిఎ చట్టాన్ని ఆమోదించిందన్నారు. సిపిఎస్ పాపంలో కాంగ్రెస్, బీజేపీ, ఇతర ప్రాంతీయ పార్టీలు అన్నీ భాగస్వాములే అన్నారు. నేడు ఉద్యోగ, కార్మిక పోరాటాలకు వెరచి కాంగ్రెస్, డిఎంకె లాంటి పార్టీలు సిపిఎస్ ను రద్దుచేసి ఒపిఎస్ ను తీసుకుని రావాలని ప్రయత్నిస్తున్నా కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ, మోడీ ప్రభుత్వం మోకాలడ్డుతోందన్నారు. కానీ అనేక బీజేపీ పాలిత రాష్ట్రాల్లో సిపిఎస్ కు వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటాల వల్ల వారు కూడా సిపిఎస్ రద్దు చేయాలని కేంద్రాన్ని కోరుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు కృష్ణ ,వెంకట్ ,శ్రీహరి, యాదవ రెడ్డి ,మండల బాధ్యులు కృష్ణ మూర్తి, కనకయ్య, శ్రీనివాస్, శ్రీధర్, నాగరాజు, ఉప్పలయ్య, ఆగయ్య, గోవర్ధన్ రెడ్డి, నర్సింహులు తదితర పాల్గొన్నారు.




## జనగామ జిల్లాలో ఉన్న ప్రభుత్వ పంచరాయి భూములు పేదలకు పంచాలి

### మంగళపల్లి జనార్ధన్

జనగామ ఆగస్ట 24 (ప్రజామంటలు):
జిల్లాలో ఉన్న ప్రభుత్వ పంచరాయి భూములను అర్హులైన పేదలకు పంపిణీ చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మంగళంపల్లి జనార్ధన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షులు మండల గట్టుమల్లో అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన జనార్ధన్ మాట్లాడారు. గత సమావేశం నుండి ఈ సమావేశం వరకు మరణించిన కార్మికులకు నాయకులకు కేరళలో మంచుకొండలు విరిగి వందలాది కుటుంబాలు కార్మికులు చనిపోయిన వారికి ఈ సమావేశం రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం జనార్ధన్ మాట్లాడుతూ.... ఈనెల 3, 4 తేదీలలో వేములవాడలో జరిగిన రాష్ట్ర కౌన్సిల్ సమావేశాల నిర్ణయాలను వివరిస్తూ సెప్టెంబర్ ఐదున కలెక్టరేట్ల ముందు జరిగే ధర్నాలను అధిక సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు.అక్టోబర్ అక్టోబర్ లో 2020 24 సంవత్సరం సభ్యత్వం పూర్తి చేయాలని నవంబర్లో జిల్లా మహాసభలకు సన్నద్ధం కావాలని నిధి సమకూర్చుకొని సంఘ బలోపేతం చేయాలని, జనవరిలో రాష్ట్ర మహాసభల జయప్రదం చేసి కాంగ్రెస్ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను వ్యవసాయ కార్మికులకు సంవత్సరానికి 12000 వెంటనే అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పిట్టల కుమారస్వామి నకిర్త రాములు బంటు పాండు దండుగుల ఐలయ్య బోళ్ల యాదగిరి సీతారాం నాయక్ వెంకట్ రెడ్డి అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



జనగాం జిల్లా కొత్తగూడెం మంగలి బండ తండాలో గుగులోతు దేవుల అనారోగ్యంతో మరణించగా అంత్యక్రియలకు శాగ ధనప్రకాష్ సుజనా ఫౌండేషన్ తరుపున కర్ర సహాయం చేసిన ఫౌండేషన్ చైర్మన్ శాగ దేవరాజ్.

# చెరువుల పరిరక్షణకు ముందుకు రండి

## మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఇంగిలే రామారావు



**జమ్మికుంట ఆగస్ట్ 25 (ప్రజామంటలు) :** ఇల్లందకుంట మండలంలోని 18 గ్రామాలలో చెరువుల ఆక్రమణ పై సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలని రామారావు పిలుపునిచ్చారు. ప్రకృతి పర్యావరణాన్ని కాపాడాలని చెరువుల ఆక్రమణ పై అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. సమాజంలో మన బాధ్యతగా ముందుగా చెరువు కుంటల విస్తీర్ణం తెలుసుకోండి. చెరువులు కుంటలు ఆక్రమణకు గురి అయితే దానికి సంబంధించిన అధికారులకు సమాచారం తెలియజేయాలి అన్నారు .వాటి వెనుక ఎంత పెద్ద వాళ్ళు ఉన్నా ఏ పార్టీ వారైనా సమాచారాన్ని తెలియజేస్తే సంబంధిత అధికారులు చర్యలు తీసుకుంటారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చెరువుల పరిరక్షణకు జరుగుతున్న కార్యక్రమంలో ప్రజలు స్వచ్ఛందంగా భాగస్వాములు కావాలని సూచించారు. ప్రభుత్వం ఎవరి మీద కక్షపూరితంగా ఉద్దేశపూర్వకంగా వ్యవహరించదని అన్నారు. ఇది వ్యక్తుల మీద పార్టీల మీద జరుగుతున్న పోరాటం ఎంత మాత్రం కాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పరివర్తన తేవాలని చేస్తున్న చర్య అని ప్రజాపాలనలో తీసుకున్న సుపరిపాలన దిశగా అడుగులు వేస్తున్నామన్నారు.చెరువులను కాపాడండి భావితరాలకు బంగారు బాటలు వేయండి మీ గ్రామాల్లోని చెరువుల్లో నీరు నిలువ ఉంటేనే అందరికి సౌలభ్య%శీ%గ ఉంటుందన్నారు. చెరువుల పరిరక్షణకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలన్నారు. ఈ రోజు సమాజంలో మన బాధ్యతగా మనం భవిష్యత్ తరాలకు ఇచ్చే వరం ఇది అన్నారు.

# సంఘ పటిష్టత కోసం ప్రతి ఒక్కరుముందుండాలి



**రాయికల్ ఆగస్టు 25 (ప్రజామంటలు):** ఆర్యవైశ్యసంఘ పటిష్టత కోసం ప్రతి ఒక్కరూ ముందుండాలని జగిత్యాల జిల్లా ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు మైలారపు లింబాద్రి అన్నారు. ఆదివారం రాయికల్ పట్టణంలో పట్టణ ఆర్యవైశ్య మహిళా సంఘం నూతన ప్రమాణ మహోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు లింబాద్రి మాట్లాడుతూ మహిళలు ఇంటికి పరిమితం కాకుండా అన్ని రంగాల్లో ముందుండాలని పిలుపునిచ్చారు. సంఘ పటిష్టత కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరిని అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్పర్సన్ రమాదేవి. కౌన్సిలర్ అనురాధ. రాయికల్ పట్టణ అధ్యక్షులు కూరగాయల రవి. మండల అధ్యక్షులు గంపా ఆనందం. మెట్పల్లి పట్టణ అధ్యక్షులు మైలా రపు రాంబాబు. రాష్ట్ర నాయకులు. కటకం రాజేశ్.పట్టణ ఆర్యవైశ్య మహిళ అధ్యక్షురాలు జిల్లాల లావణ్య ప్రధాన కార్యదర్శి సిద్ధంశెట్టి స్వప్న కోశాధికారి అయిత మాధవి తోపాటు కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వార్షిక తనిఖీల్లో భాగంగా బుగ్గారం పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన

## జగిత్యాల డిఎస్పి డి. రఘు చందర్



**జగిత్యాల ఆగస్ట్ 25 (ప్రజామంటలు) :** ప్రజలకు మరింత చేరువ అయ్యేలా పోలీస్ విధులు ఉండాలని , ప్రజా సమస్యల పైన వెంటనే స్పందిస్తూ బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా భరోసా కల్పించాలని డీఎస్పీ సూచించారు.ఆదివారం రోజు వార్షిక తనిఖీ లో భాగంగా బుగ్గారం పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి సిబ్బంది పని తీరు గురించి తెలుసుకున్నారు. డ్యూటీ పరంగా, ఆరోగ్యపరంగా ఏమైనా సమస్యలు ఉన్నాయని సిబ్బందిని అడిగారు. అనంతరం పోలీస్ స్టేషన్లో నమోదైన కేసుల వివరాలను,రికార్డులను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ.... పలు సమస్యల పైన వెంటనే స్పందిస్తూ బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా భరోసా కల్పించాలని, ప్రజలతో స్నేహపూర్వకంగా మెలగాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేసే వారితో కఠినంగా ఉండాలని, అసాంఘిక కార్యకలాపాల గురించి ప్రజలు పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.పోలీస్ స్టేషన్ లో పెట్రో కార్, బ్లూ కోల్ట్ సిబ్బంది సమర్థవంతంగా విధులు నిర్వహించాలని, రౌడీ షీటర్ల పట్ల కఠినంగా ఉండాలని అన్నారు.పోలీస్ స్టేషన్ సిబ్బంది విధిగా గ్రామాలలో పర్యటించాలని ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉండాలని సూచించారు. ప్రజలకు సైబర్ నేరాల పట్ల, సైబర్ నేరగాళ్ళు చూపే మోసాల గురించి ప్రజలకు అవగాహన కల్పించి చైతన్య పరచాలని, గంజాయి నిర్మూలనకు అందరూ సహకరించాలని తెలిపారు. ఈ సందర్భంగా బుగ్గారం గ్రామాన్ని అనుసంధానం చేస్తూ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన 7 సీసీ కెమెరాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి సిఐ రామ్ నర్సింహారెడ్డి, బుగ్గారం ఎస్సై శ్రీధర్ రెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.







# జ్యోతి హైస్కూల్ ఐఐటి అకాడమీలో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు

జగిత్యాల ఆగస్ట్ 25 (ప్రజామంటలు): పట్టణంలోని జ్యోతి హైస్కూల్ ఐఐటి అకాడమీలో ముందస్తు శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల డైరెక్టర్ శ్రీ బియ్యాల హరిచరణ్ రావు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ " కలియుగంలో కల్మషాల్ని హరించి, పుణ్యాల్ని ప్రసాదించే పర్వదినం 'దుష్టశిక్షణ.. శిష్ట రక్షణ' అన్న గీతోపదేశంతో మానవాళికి దిశనిర్దేశం చేశారు. కృష్ణభగవానుడు. మహాభారత యుద్ధాన్ని ముందుండి నడిపించిన మార్గదర్శి ఆయన. మహా భాగవతం కథలను విన్నా... దృశ్యాలను తిలకించినా జీవితానికి సరిపడా విలువలెన్నో బోధపడతాయి. ఆ కావ్యం ఇప్పటి పరిస్థితులకు ఒక మార్గదర్శకంగా ఉండటం కృష్ణుడి మహోన్నత వ్యక్తిత్వానికి, ఆయన లీలలకు అద్దం పడుతోంది. ద్వాపరయుగంలో జన్మించిన కృష్ణుడు నేటి కలియుగానికి ఆదర్శంగా నిలుస్తున్నారు. అందుకే ఆయన్ను అందరూ తమ ఇష్టదైవంగా కొలుస్తున్నారు. అని అన్నారు.శ్రీకృష్ణుడు ఉద్భవించినటువంటి శ్రీకృష్ణాష్టమిని మన దేశంలోనే కాకుండా యావత్ ప్రపంచంలో కోలాహాలంగా నిర్వహించడం జరుగుతుందని విద్యార్థుల్లో భక్తిభావాలను పెంపొందించడానికై మరియు చారిత్రాత్మకమైన శ్రీకృష్ణుని చరిత్ర తెలియజేయానికై పాఠశాలలో నేడు ముందస్తు కృష్ణాష్టమి వేడుకలను నిర్వహించడం జరిగింది అని అన్నారు.అదే విధంగా ప్రతి సంవత్సరం భగవద్గీత పారాయణ తరగతులను కూడా నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు శ్రీకృష్ణుని, గోపికల వేషాధారణలతో విచ్చేసి పండుగ వాతావరణాన్ని మరింత రెట్టింపు చేశారు. విద్యార్థులు ప్రదర్శించిన నృత్య ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో హాజరైన విద్యార్థుల తల్లిదండ్రులకు పాఠశాల డైరెక్టర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు బియ్యాల హరిచరణ్ రావు, శ్రీధర్ రావు మౌనికారావు, అజిత, రజిత ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# స్వర్ణ కంకణముతో అర్చకులు మొగిలిపాలెం రాంబాబుకు ఉత్తమ పురస్కారం

## అభినందించిన ఈవో కిషన్ రావు,ఆలయ అర్చకులు,సిబ్బంది

**భీమదేవరపల్లి ఆగస్టు 25 (ప్రజామంటలు):** తెలుగు సాహితి అకాడమీ ట్రస్టు హైదరాబాద్ ఆధ్వర్యంలో శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానం ముఖ్య అర్చకులు మొగిలిపాలెం రాంబాబు ధర్మపత్ని లలితాదేవి లను స్వర్ణ కంకణంతో ఘనంగా సన్మానించి, నగదుతో పాటు, మెడల్ ఇచ్చి ఘనంగా సన్మానించారు. శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానంలో ఆధ్యాత్మిక భావన, దీక్ష కార్యక్రమాలు, ఆలయ అభివృద్ధికి చేసిన కృషికి చేసిన సేవలను గుర్తించి, తెలంగాణ రాష్ట్రంలో అందజేస్తున్న అవార్డులో భాగంగా కొత్తకొండ దేవాలయంలో ముఖ్య అర్చకునికి స్వర్ణ కంకణ అవార్డు రావడం సంతోషకరం అని పలువురు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఈవో కిషన్ రావు మాట్లాడుతూ%ొ%.. లయంలో పనిచేస్తున్న అర్చకులు మొగిలిపాలెం రాంబాబు సేవలను గుర్తించి ఇంత పెద్ద అవార్డు రావడం చాలా గర్వించదగ్గ విషయమని




అన్నారు. రాంబాబు కోఆర్డినేశన్ పట్ల ఆలయ అర్చకులు, ఆలయ సిబ్బంది అభినందనలు తెలియజేశారు.



# బదిలీపై వెళ్లిన కార్యదర్శి,సన్మానించిన పంచాయతీ పాలకవర్గం

**జమ్మికుంట ఆగస్ట్ 25 (ప్రజామంటలు):** జమ్మికుంట మండలంలోని పాపయ్యపల్లి గ్రామంలో గతంలో పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహించిన క్రాంతి కుమార్ సాధారణ బదిలీల్లో భాగంగా ఇల్లందకుంట మండలం కనగర్తి గ్రామ పంచాయతీకి బదిలీ కాగా ఆదివారం రోజున పాపయ్యపల్లి గ్రామంలో ఆత్మీయ బదిలీ వీడ్కోలు సమావేశం తాజా మాజీ పాలకవర్గం, సిబ్బంది,గ్రామ ప్రజలు గ్రామ పంచాయతీ ఆవరణలో నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ:పంచాయతీ కార్యదర్శిగా మన గ్రామానికి ఎనలేని సేవలందించిన వ్యక్తి క్రాంతి కుమార్ అని కానీ బదిలీ పై పాపయ్యపల్లి గ్రామంలో నుండి వేరే గ్రామానికి వెళ్లడం చాలా బాధాకరమని, గ్రామంలో అందరితో మమేకమై ప్రతి కుటుంబంలో ఒక సభ్యుడుగా ఉన్నాడని గ్రామా అభివృద్ధికి ముందుండి నడిపించడంలో ఎంతో కృషి చేసి బదిలీపై వెళ్లడం చాలా బాధాకరమని అన్నారు. పంచాయతీ కార్యదర్శి క్రాంతి కుమార్ మాట్లాడుతూ.... నా ఫస్ట్ పోస్టింగ్ పాపయ్యపల్లి గ్రామం కావడం నా అదృష్టమని నన్ను ఈ గ్రామ ప్రజలు సొంత వ్యక్తిల చూసుకొని నాకు సహకరించినందుకు పాలకవర్గానికి సిబ్బందికి గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ వజ్జపల్లి ఆగయ్య, తాజా మాజీ ఉపసర్పంచ్ గుండెకారి రాము, వార్డ్ సభ్యులు మీసాల శంకర్,ఆరేపల్లి స్వరూప, గుండెకారి సరోజన, తొర్నే సంజీవరావు, సూరం రవీందర్, గ్రామ ప్రజలు అంబరగొండ బాపురావు, వజ్జపల్లి మనోహర్ రావు, గ్రామపంచాయతీ సిబ్బంది సమ్మయ్య, భద్రయ్య, తోపాటు గ్రామ ప్రజలు, పాల్గొన్నారు.





వేలేరు మండలం శాలపల్లి గ్రామానికి చెందిన కీ.శే. దమేరా అనిల్ దశదిన కర్మకు హాజరై చిత్రపటానికి నివాళు అర్పించిన కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ సర్పంచ్ వి. మల్లికార్జున్ వేలేరు మండల సమన్వయ కమిటీ సభ్యులు మురవత్ లక్ష్మణ్ నాయక్, సీనియర్ నాయకులు కూరపాటి అశోక్, రమేష్, మరియు గ్రామస్థులు

# ఘనంగా బీపీ మండల్ జయంతి వేడుకలు



**హుజురాబాద్ ఆగస్ట్ 25 (ప్రజామంటలు) :** బీసీ రిజర్వేషన్ల జాతిపిత బిపి మండల్ 106వ జయంతి వేడుకలు ఆదివారం హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ ఉన్నత పాఠశాల మైదానంలో వాకర్స్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ... బీహార్ కు చెందిన భూపేంద్ర ప్రసాద్ మండల్ బీసీల అభ్యున్నతి కోసం ఎంతో కృషి చేశాడని, మురార్జీ దేశాయ్ కాలంలో బీసీల కోసం దేశమంతా తిరిగి 27% రిజర్వేషన్ ఉండాలని ప్రతిపాదించారని అన్నారు విపి సింగ్ ప్రధాని గా ఉన్న కాలంలో ఆయన సిఫార్సులు ఆమోదించారని కానీ రాజకీయ కారణాలవల్ల అమల్లోకి రాలేదని అన్నారు ఆయన ఆశయాలను పూర్తిచేస్తే బీసీలకు రాజ్యాధికారం వస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ , బీసీ నాయకులు సాదుల రవీందర్ బాబు, రిటైర్డ్ హెచ్ఎం వేల్పుల రత్నం కొన్ని రాజిరెడ్డి జన్నయ్య రామచంద్రం మునీరుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**హుజురాబాద్ ఆగస్టు 25 (ప్రజామంటలు) :** హుజురాబాద్ పట్టణం లోని నలంద హైస్కూల్ లో 1993-94 సంవత్సరంలో 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం హుజురాబాద్ పట్టణంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు తమ చిన్ననాటి స్మృతులను నెమరు వేసుకున్నారు. అప్పుడు చదువుకున్న తమ స్నేహితులను ఉపాధ్యాయులను గుర్తు చేసుకున్నారు తాము ఎంత ఎదిగిన పాత వారిని మరచిపోలేదని, మరిచిపోమని మరొకసారి కలుసుకోవాలని అనుకున్నారు. ఈ కార్యక్రమంలో గాజుల సునీల్, దాసరి రాజేందర్ రెడ్డి, కంకణాల రమేష్ రెడ్డి, రమణారెడ్డి, మంద వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా బీపీ మండల్ జయంతి





**ఇల్లందకుంట ఆగస్టు 25 (ప్రజామంటలు):** బీసీ రిజ్వేషన్ల పితామహుడు బీపి మండల్ జయంతి సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం ఇల్లందకుంట మండల్ అధ్యక్షులు మొత్కూరి శ్రీనివాస్ గౌడ్, పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. స్థానిక ఇల్లందకుంట మండల కేంద్రము లో బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు మొత్కూరి శ్రీనివాస్ గౌడ్, ఆధ్వర్యంలో చేపట్టిన బీపి మండల్ 106 వ జయంతి కార్యక్రమం లో వారు పాల్గొని ఘనంగా నివాళులు అర్పించి మాట్లాడుతూ ఇప్పుడు ఓబీసీలు విద్యా ఉద్యోగం లో అనుభవిస్తున్న 27 శాతం రిజర్వేషన్లు బీపీ మండల్ చేసిన సిఫార్సు వలన అని తెలిపారు.వెనుకబడిన తరగతుల స్ఫూర్తి ప్రదాత బిందేశ్వరి ప్రసాద్ మండల్ అని కొనియాడారు.బీసీ లు ఎదుర్కొంటున్న వివక్షను ప్రశ్నించి ముఖ్యమంత్రి పదవిని వదులుకున్న బీసీ పక్షపాతి అని తెలిపారు. రెండవ జాతీయ బీసీ కమిషన్ సభ్యుడిగా బీసీ లకు 27శాతం రిజర్వేషన్లు సాధించిన గొప్ప మానవతావాది అని తెలిపారు. కేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసి బీసీ జనగణన చేసినప్పుడే ఆ మహనీయునికి నిజమైన నివాళి అర్పించనట్లు అవుతుందని తెలిపారు. బీపి మండల్ జయంతిని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కారింగుల రాజేందర్, తోడేటి మధుకర్,గైకోటి రాజు, మురహరి రాజు, తోడేటి వినయ్, దేవేందర్, తిరుపతి, వీరస్వామీ, మల్లయ్య, శ్రీనివాస్, శంకర్, శ్రీనివాస్,వికాస్, రమేష్, నరేందర్, వేంకటేశ్, సురేందర్,రావుల రాజు, తదితరులు పాల్గొన్నారు.

## వ్యాసకర్తలకు వినతి

రాజకీయ, ఆర్థిక, సామాజిక అంశాలపై వ్యాసాలు పంపేవారు మీ వ్యాసాలను వీలైనత క్లుప్తంగా, వివరణాత్మకంగా, 350-400 ల పదాలకు పరిమితం అయి ఉండేలా చూడండి. పెద్ద వ్యాసాలను పరిశీలించనడం సాధ్యం కాకపోవచ్చని గ్రహించగలరు. వర్డ్ డాక్యుమెంట్, లేదా ఓపెన్ ఫైల్ లో, ఈ మెయిల్ కు మాత్రమే పంపగలరు.

mantalukathalu@gmail.com

-ఎడిటర్

# భారత్ అంటేనే మర్యాద, మన్నన

అవును నిజం భారత్ ఓ శాంతి కాముక దేశం. మర్యాద, మన్నలకు నిలయం. అయితే కొందరు వివిధ దేశాలలో స్థిర నివాసం ఏర్పరచుకున్న భారతీయులు అక్కడి చట్టాలను గౌరవించక, విదేశీ సంస్కృతిని భంగా పరుస్తూ భారత దేశ ప రువును మంట గలుపుతున్నారు. ఇటీవల కొందరు భారత విద్యార్థినిలు
చదువు కోవడానికి వెళ్ళారు. బాగానే ఉంది. కాని ఆ విద్యార్థినిలు చేసిన పనులు దేశానికే అవమానంగా ఉన్నాయి. సదరు విద్యార్థులు అమెరికా లోని ఓ షాపింగ్ మాల్ లోకి వెళ్లి వస్తువులు తస్కరించడం, వాటికి బిల్లు చెల్లించక పోవడం క్షమించరాని తప్పు. వారు పట్టు బడి తమ ఉజ్వల భవిష్యత్ కొ ల్పోయారు.
దీనికి కారణం ఎవరు? కోటి అశలతో విదేశాలకు పంపిన తల్లితండ్రులదా, లేక క్రమశిక్షణ లోపమా అని బేరిజు వేసుకుంటే క్రమశిక్షణ లేని వారి నడవడి. అక్కడ బిల్లింగ్ దగ్గర ఎవరు మనుషులు ఉండరు. అదే మన వారికి కలిసి వచ్చింది.

అలా తస్కరించడం పిల్లాట అనుకున్నారు కాబోలు. అది వారి జీవితానికి మచ్చ అయింది. అందుకనే ఏ దేశం లో ఉన్నా మనం ఆ యా దేశ చట్టాలు గౌరవించాలి. ఇలా ఒకరు ఇద్దరు కాదు. చాలా మంది భారతీయులు చెడు సంస్కృతిని అలవర్చుకున్నారు. పెద్ద, పెద్ద పదవులు, హోదా ఉన్న వారు కూడ కొన్ని దుశ్చర్యలు చేస్తూ భారత్ పరువును మంట గలుపుతున్నారు. ఇటీవలనే ఓ భారతీయ వైద్యుడు దుర్మార్గ పనులు చేస్తూ, క్షమించరాని, నేరస్తుడుగా పట్టుబడ్డాడు. అతని పేరు ఉమర్ అజీజ్. పేరుకు వైద్యుడు. అమెరికా లో వైద్యం అంటేనే చాలా ఖరీదైనది. అనారోగ్యం తో బాధపడే వారు ఆయన దగ్గరకు వచ్చేవారు. వాళ్ళల్లో పలువురు స్త్రీలు, చిన్న పిల్లలు. వాళ్ళు బాత్ రూమ్ లోకి వెళ్ళినప్పుడు, దుస్తులు మార్చుకునే సమయంలో, ఇంకా తదితర పనులలో ఉన్నప్పుడు గుట్టుగా కెమెరాలను ఏర్పాటు చేసి వారి ఫోటోలు తీయడం దేనికి సంకేతం. ఇంకా ఘోరం ఏమిటంటే స్త్రీలు మెలకువగా లేనప్పుడు,

నిద్ర పోతున్న సమయంలో వారి పై కన్ను, మిన్ను గానక లై 0గిక దాడి చేయడం, కొందరిని భయపెట్టడం, లోబర్చుకోవడం చేయడం పరమ దుర్మార్గం. మహిళల నగ్న చిత్రాలు కొన్ని వేలు ఉన్నాయని భోగట్టా. ఇది చూసి సహించలేక ఉమర్ అజీజ్ భార్యనే స్వయంగా పోలీసులకు తెలియ జేయటం తో అతని దారుణాలు బయటపడ్డాయి. ఆమె ఎవరో కాని ఒక స్త్రీ. సాటి స్త్రీలకు జరుగుతున్న అన్యాయాన్ని దైర్యంగా ఫిర్యా దు చేయడం అభినందించ వలసిన విషయం. ఒక భారతీయ డాక్టర్ అలా అగ్ర రాజ్యంలో చేయడం తో భారత్ పరువు పోయినట్లు అయింది. ఒక పరాయి దేశంలో ఉండి ఎందుకు ఇలా చేస్తారో అర్ధం కావడం లేదు. భారత్ ప్రతిష్ట పెంచే పనులు చేయలే కాని ఇటువంటి పాడు పనులు, చేష్టలు కాదు. భారత్ ను సందర్శించడానికి వచ్చిన వి దే శీ యువతులు కావొచ్చు,భార్య భర్తలు కావొచ్చు, వాళ్ళను మనం ఆదరించాలి,

వారితో గౌరవభావం తో ఉండాలి. కొంత మంది భారతీయు లు సహాయ సహకారాలు అందిస్తారు. అప్పుడు మన దేశ ప్రతిష్ట పెరుగుతుంది, పలువురు కీర్తిస్తారు. అయితే కొంత మంది విరుద్ద స్వభావం ఉన్న వాళ్ళు వాళ్ళ పట్ల వెకిలి చేష్టలు చేస్తూ, అత్యాచారాలకు పాల్పడిన మృగాళ్ళు ఉన్నారు. అప్పుడు దేశ పరువు పోతుంది, సిగ్గుతో తల వంచుకోవలసి వస్తుంది. అటువంటి వారిని ఏ విచారణ లేకుండానే చాలా కఠినంగా శిక్షించాలి. విదేశాలలో భారత్ కీర్తిని పెంచిన వారు కోకొల్లలు. అంతరిక్ష 0లో కి వెళ్ళిన మన ప్రవాస భారతీయురాలు సునీత విలియమ్స్ అమెరికాకే తల మా నికంగా నిలిచారు. అంతెందుకు అమెరికా అధ్యక్ష పదవికి పోటీ పడుతున్న డెమోక్రటిక్ అభ్యర్థి కమల హ్యా రి స్ మన భారత దేశానికి చెందిన వారే, బ్రిటన్ మాజీ ప్రధాని రుషి సినాక్ మన భారతీయుడు కావడం మనకు గర్వ కారణం. వీరే కాక ఎంతో మంది భారతీయులు విదేశాలలో భారత్ ప్రతిష్ట ను పెంచారు. అందుకే భారత్ అంటేనే మర్యాద, మన్నన అంటారు.

కొందరు దుర్మార్గులు భారత్ పేరును చెడ గోడుతూ కలంకి తులు అవుతున్నారు. విదేశాలలో, ముఖ్యంగా అమెరికా వంటి అగ్ర రాజ్యం లో ఉన్న భారతీయులు అక్కడి చట్టాలు గౌరవిస్తూ, విదేశీయులతో మర్యాద, మన్నన పొందాలి. అమెరికా పోవడం ఎందుకు? అని ప్రశ్ని0చుకుంటే డబ్బు కోసం అని టక్కున చెబుతారు. కాని అక్కడ మనం ఎంతో జా గ రూ క త గా మెలగి మన తల్లితండ్రులకు, భారత్ కు మంచి పేరు తేవాలి. ఈ విషయాన్ని ప్రతి ఒక్క విదేశీ భారతీయు డు తెలుసుకుని ప్రవర్తించాలి. అమెరికా ను సందర్శించే పర్యాటకులు కూడ అక్కడి చట్టాలు గౌరవించి, భారత్ అంటే మర్యాద, మన్నన అనే పేరు నిలబెట్టాలి.

– కనుమ ఎల్లారెడ్డి,
93915 23027

## అవతరించు కృష్ణా!

ఓ జగదానందకారకా!
అన్యాయం విస్తరించి
న్యాయాన్ని నామరూపాలు లేకుండా
తుడిచిపెడుతున్న ప్రస్తుత వ్యవస్థ
కనువిప్పు కలిగించేలా,
కాళీయుని పొగరణిచి
గోవర్ధనగిరి ఎత్తి గోకులాన్ని కాపాడినట్టుగా,
ధర్మసమాజ సంస్థాపనకై
కదలిరా! గీతాచార్యునివై.

ఓ యదువంశతిలకా!
కన్నవారి కలలను,పెంచిన వారి పేరును
నిలిపిన నీవు,
కన్నవారి ఋణం తీర్చుకోవడం
కనీసధర్మమనిజి
కృతజ్ఞతాభావంతో మెలగాలని
నేటితరం జనులకు
ప్రభోదించుటకై వేగిరమే రావా!

ఓ కారుణ్యమూర్తీ!
పూటగడవక ఖాళీపాత్రలు దర్శనమిచ్చే
కుటుంబాలెన్నో!
నీ సిరిమువ్వల అడుగుల సవ్వడితో
ఆ ఇళ్లల్లో వెన్నముద్దలు సమృద్ధి చేసి,
వారి కష్టాలు రూపుమాపుటకు
త్వరగా రావా!

ఓ జగద్రక్షకుడా!
అహంముల్లు విరిచి,
దానవత్వాన్ని కూకటివేళ్ళతో పెకిలించి,
ప్రేమతత్వాన్ని ప్రజలకు పరిచయం చేసిన
దైవత్వం నీవు.
సమస్యల చిక్కుముడులను విప్పి,
జీవితతత్వాన్ని బోధించి,
అంతా ఆశాశ్వతమని బోధించింది
నీ కృష్ణతత్వం.
అందుకే...
ఓ విశ్వవ్యాపకుడా!
ఎక్కడచూసినా నీ రాకనభిలాషించే
కోటిఆశల "ఉట్లే"!

కరములు జోడించి వేడుతున్నాం,
వేగిరమే కదలిరా కన్నయ్యా!
జగతి రక్షణకై.

వేమూరి శ్రీనివాస్,
సాహితీ పురస్కార గ్రహీత,
తాడేపల్లిగూడెం,
9912128967

## మున్నూరు కాపు సోదరులకు, మిత్రులకు అన్ని విధాలా అండగా ఉంటాం






జగిత్యాల ఆగస్ట్ 25 (ప్రజామంటలు): జిల్లాలోని బండారి గార్డెన్స్ లో ఆదివారం రోజున జరిగిన జగిత్యాల జిల్లా నూతన మున్నూరు కాపు సంఘ కర్యవర్గ సభ్యుల ప్రమాణస్వీకార కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ,ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యే సంజయ్ కుమార్, జగిత్యాల మున్సిపల్ చైర్మన్ అడువల జ్యోతి గార్లతో కలిసి పాల్గొన్నారు. ఈ సంధర్భంగా నూతనంగా ఎన్నికైన మున్నూరు కాపు కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ.... గ్రామాల్లోఎవరికి ఎటువంటి కష్టం వచ్చిన ముందుండే వారు మా మున్నూరు కాపు సోదరులనీ, నూతనంగా జగిత్యాల జిల్లా మున్నూరు కాపు సంఘ కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైన ప్రతి ఒక్కరికీ శుభాకాంక్షలు తెలిజేస్తున్నమని, మున్నూరు కాపు సంఘ భవన నిర్మాణానికి సహకారం అందించాలని మమల్ని కోరడం జరిగిందనీ వారి సంఘ భవన నిర్మాణంలో ప్రభుత్వం నుండి ఎటువంటి సహకారం అవసరం ఉన్న అందించడానికి సిద్ధంగా ఉన్నామని,రాష్ట్రంలో మొదటి సారి మున్నూరుకాపు సంఘ ఫెడరేషన్ ఏర్పాటు చేసి 50 కోట్ల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం కేటాయించడం జరిగిందని,రాష్ట్ర మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్, మంత్రి శ్రీధర్ బాబు నేతృత్వంలో మీకు అన్ని విధాలా అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు కార్యవర్గ సభ్యులు, సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## బిజెపి సభ్యత్వ నమోదు 2024 కార్యశాల సమావేశం

కోరుట్ల ఆగస్ట్ 25 (ప్రజామంటలు): పట్టణంలో కటకం సంగయ్య ఫంక్షన్ హాల్లో భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు ఉత్సవం 2024 కార్యశాల సమావేశంలో ముఖ్యఅతిథి రాష్ట్ర కార్యదర్శి పల్లె గంగారెడ్డి, జిల్లా అధ్యక్షులు పైడిపల్లి సత్యనారాయణ రావు తో కలిసి పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జ్ డా. బోగ శ్రావణి. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా సభ్యత్వ నమోదు ఇంచార్జ్ డాక్టర్ రఘు , జిల్లా ప్రధాన కార్యదర్శులు రాగిళ్ల సత్యనారాయణ, యాదగిరి బాబు, కోరుట్ల అసెంబ్లీ కన్వీనర్ సుఖేందర్ గౌడ్, కన్నం అంజన్న, వడ్డేపల్లి శ్రీనివాస్ మరియు వివిధ మండల అధ్యక్షులు జిల్లా పదాధికారులు ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సాహితీ వట వృక్షం జువ్వాడి గౌతమరావు

### కరీంనగర్ సాహితీ వేత్త గౌతమ రావు యాదిలో



రామ కిష్టయ్య సంగన భట్ల
9440595494



ఆయన ఒక సాహితీ పట వృక్షం. స్వయంగా కవి మాత్రమే కాకుండా, ఎందరో సాహితీ వేత్తలకు ఆశ్రయ దాత. దివంగత ప్రధాని పి.వి. నరసింహా రావు, కాళోజీ నారాయణరావు, కోవెల సుప్రసన్న, సంపత్ కుమార ఆచార్య, సామల సదాశివ లాంటి సాహితీ దురంధరులతో సాన్నిహిత్యం కలిగి ఉన్నవారు. ప్రధానంగా కవి సామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణతో ఆయనకు గల అనుబంధం, విశ్వనాథను కరీంనగర్ రప్పించి, అక్కడి డిగ్రీ కళాశాల ప్రాచార్యునిగా విధులు నిర్వహించేలా చేసింది. తద్వారా ఉత్తర తెలంగాణకు చెందిన సాహితీ వేత్తల సంగమానికి వేదికను ఏర్పరచి, సాహిత్య సుసంపన్నానికి కార్య క్షేత్రాన్ని సిద్ధం చేసింది. ఇలా కరీంనగర్ లో సాహితీ సౌరభాలు గుబాళించ దానికి అహరహం శ్రమించిన సాహితీ ప్రియుడు జువ్వాడి గౌతమరావు. గౌతమ రావు సాహితీ వేత్తనే కాకుండా, స్వాతంత్ర్య పోరాటంలో యోధుడు. సోషలిస్టు భావాలను జీర్ణించుకున్న వ్యక్తి. ఔరంగాబాద్ జైలు గోడలను ఛేదించుకొని వచ్చిన ధైర్యశాలి.

జువ్వాడి గౌతమరావు (ఫిబ్రవరి 1, 1929 – ఆగస్టు 24, 2012) కరీంనగర్ మండలం ఇరుకుళ్ళ గ్రామంలో 1929, ఫిబ్రవరి 1న జువ్వాడి గౌతమరావు జన్మించాడు. కరీంనగర్లో విద్యాభ్యాసం సాగించాడు. ఉస్మానియా విశ్వ విద్యాల యంలో బీఏ ఎల్ఎల్బీ పట్టా పుచ్చు కున్నాడు. పీవీ నరసింహా రావు, కోవెల సుప్రసన్నా చార్య, కోవెల సంపత్కుమారా చార్య వంటి సాహితీ మిత్రులతో ఆయనకు చాలా సాన్నిహిత్యం ఉన్నది. కరీంనగర్ సాహిత్య చైతన్య కేంద్రంగా భాసిల్లడంలో గౌతంరావు పాత్ర అసామాన్యం, అద్వితీయం. కరీంనగర్లో తెనుగు ఉనికిని కాపాడుతూ, అనేక కవితా గోష్టులలో పాల్గొంటూ నిరంతర సాహిత్య సేవ చేసిన భాషాభిమాని జువ్వాడి. ఆధునిక కాలంలో అడుగంటి పోతున్న సంప్రదాయ కవితా పరిరక్షణ కోసం పాటు పడ్డాడు. వరంగల్ లో కాళోజీ, ఆదిలాబాదులో సామల సదాశివ మాదిరిగా కరీంనగర్లో జువ్వాడి గౌతంరావు సాహితీ వటవృక్షంగా వేలాది మంది సాహితీ కారులకు ఆశ్రయ మిచ్చాడు. ప్రగతి గామిగా ఉంటూనే విశ్వనాథ రామాయణ కల్పవృక్షానికి, విశ్వనాథకు భక్తుడిగా మారాడు. ప్రేమతో విశ్వనాథుని తన హృదయంలో దాచు కొన్నాడు.

కవి సామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణకు జువ్వాడి అత్యంత ఆత్మీయుడు. విశ్వనాథ రచించిన రామాయణ కల్పవృక్షాన్ని శ్రావ్యమైన కంఠంతో తమదైన శైలిలో అంతరార్థాలను విశదీకరిస్తూ రసికులకు వినిపించ గలిగి, ఆయన మూర్తి తత్వాన్ని ఆవిష్కరించాడు. తానే రచించాడా అన్నంతగా ప్రజల్లోకి రామాయణ కల్పవృక్షాన్ని తీసుకెళ్లాడు. జువ్వాడి ప్రోద్బలం తోనే విశ్వనాథ సత్య నారాయణ కరీంనగర్ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ గా పని చేశారు. విశ్వనాథ 'భక్తియోగ' అనే పద్యకావ్య సంపుటిని జువ్వాడి కోసం రాసి అంకితం ఇచ్చారు. "కల్పవృక్షంలో కైకేయి', 'వేయి పడగలలో విశ్వనాథ జీవితం' వంటి జువ్వాడి సాహిత్య వ్యాసాలు సాహిత్యలోకంలో సంచలనాలు సృష్టించాయి.

నవ్య సాహిత్యోద్యమ కాలంలో కవిసామ్రాట్ విశ్వనాథ సత్య నారాయణ కొంతకాలం పాటు "జయంతి" అనే సాహిత్య పత్రిక నడిపాడు. తర్వాత దానికి జువ్వాడి సారథ్యం వహించాడు. వివిధ పత్రికల్లో జువ్వాడి రాసిన వ్యాసాల న్నింటినీ సంకలనం చేసి తెలుగు అకాడమీ మాజీ డైరెక్టర్ వెలిచాల కొండలరావు 'సాహిత్య ధార' పేరుతో ఒక పుస్తకాన్ని ముద్రించాడు. జువ్వాడి సాహిత్య కృషికి గాని, సంపాదకత్వం వహించినప్పటి జయంతి పత్రికకు గాని రావాల్సిన కీర్తి ప్రతిష్ఠలు రాలేదు. అయినా జయంతి సంపాదకుడిగా ఆయన సంపాదకత్వం పత్రికా రంగానికే వన్నె తెచ్చింది. నాడు ఇంటర్ చివరి సంవత్సరం చదువు తున్న సి. నారాయణ రెడ్డి తొలి కవిత అచ్చయింది ఆ పత్రిక లోనే. జీవితమంతా సాహితీ అధ్యయనం తోను, విశ్వనాథ కల్పవృక్ష గానం తోను గడిపాడు. జనతా పార్టీ పక్షాన 1977లో పోటీ చేసి ఓటమి చెందాడు. ఇటీవలే విశ్వనాథ ప్రత్యేక సంచికను సాహిత్య పీఠం ఆయనకు అంకితం చేసింది. 2012 ఆగస్టు 24న కరీంనగర్ సాహితీ వట వృక్షం నెలకొరగగా, 25న ఆయన అంత్యక్రియలకు సాహితీ దిగ్గజాలు, సాహిత్యాభి మానులు, ఆయన బంధు బాందవులు హాజరై ఘన నివాళులు అర్పించారు.

## రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా పోచమ్మ తల్లి బోనాల వేడుకలు



వేలేరు ఆగస్ట్ 25 (ప్రజామంటలు): వేలేరు మండల కేంద్రంలో రెడ్డి సంక్షేమ సంఘం కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో మహిళలు భక్తిశ్రద్ధలతో శ్రద్ధలతో బోనాలను ఎత్తుకొని పోచమ్మ తల్లి కి మొక్కలు సమర్పించారు ఈ సందర్భంగా ఉపాధ్యక్షుడు కోండ్రు దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ.... గ్రామంలో చిన్న పెద్ద సుఖ సంతోషాలతో జీవించాలని పాడి పంటలు సమృద్ధిగా పండాలని మొక్కోవడం జరిగిందని అన్నారు కార్యక్రమంలో రెడ్డి సంఘం ఉప అధ్యక్షులు కోండ్రు దేవేందర్ రెడ్డి ప్రధాన కార్యదర్శి దండ బుచ్చిరెడ్డి, సహాకార్యదర్శి లక్కీ రెడ్డి మల్లారెడ్డి కోశాధికారి పులుగు ఇంద్రసేనా రెడ్డి ,డైరెక్టర్ లు వెన్నవరం ప్రవీణ్ రెడ్డి కాయిత మహి పాల్ రెడ్డి, ముసుకుల రాజు, దండ్యాల రాకేష్ రెడ్డి గంగుల రణధీర్ రెడ్డి, కారం శ్రీనివాస్ రెడ్డి, కాయిత మాధవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ గుట్ట రాజేశ్వర స్వామి ఆలయంలో శ్రావణమాస ప్రత్యేక పూజలు

### మహాశివునికి అన్న పూజ



**జగిత్యాల ఆగస్ట్ 25 (ప్రజామంటలు):** జిల్లా కేంద్రంలోని శ్రీ గుట్ట రాజేశ్వర స్వామి ఆలయంలో శ్రావణమాస ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రావణమాసాన్ని పురస్కరించుకొని ఆదివారం ఉదయం మహా శివునికి అభిషేకాలు మహాశివునికి ఇష్టమైన శిరా నివేదన చేశారు. అన్నపూజ ప్రత్యేక పూజలు నిర్వహించి మంగళహారతులు సమర్పించారు. ఈ పూజాక్రతువులను ఆలయ అర్చకులు గుంటి జగదీశ్వర్ నిర్వహించారు. ఈ సందర్భంగా విశేష సంఖ్యలో భక్తులు పాల్గొని మహా శివుని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలు ప్రధాన కార్యక్రమాన్ని ఆలయ నిర్వాహకులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ నవదుర్గ సేవా సమితి నూతన కార్యవర్గ ఎన్నిక



**రాయికల్ ఆగస్ట్ 25 (ప్రజామంటలు):** శ్రీ నవదుర్గ సేవ సమితి మార్కండేయ నగర్ రాయికల్ వారి ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా గంట్యాల ప్రవీణ్, ప్రధాన కార్యదర్శిగా మోర చైతన్య, ఉపాధ్యక్షులుగా జోపువర్ మాధవ్ , శ్రీరాముల సాయికిరణ్ ,సంయుక్త కార్యదర్శులుగా బూర్ల గోపి,మానాల రాము, కోశాధికారి సంగ రాము , సంయుక్త కోశాధికారులుగా అంకం శ్రీకాంత్, అనుమల్ల సాయి, ప్రచార కార్యదర్శిలు బొమ్మకంటి నవీన్, ప్రచార సభ్యులుగా మ్యాకల భాను, భీమనాతి రాహుల్, గట్టు నవీన్ కుమార్, సూతహరి విజయ్, నరంశెట్టి మనోజ్, బూర్ల గణేష్, సుంటిగీకర్ భరత్, పేరుమల్ల శేఖర్ లను గౌరవ సలహా దారులగా ముంజ సుజీత్, గొల్లవత్తిని భారత్, గట్టు వినయ్, సాంబారు రంజిత్, రాచకొండ సురేష్, చిట్యాల భూమేష్ లను ఎన్నుకోవడం జరిగింది.

## పల్లు కుటుంబాలను పరామర్శించిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్



**గొల్లపల్లి ఆగస్ట్ 25 (ప్రజామంటలు):** గొల్లపెల్లి మండలం రాపెల్లి గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ చిర్ర గంగయ్య సతీమణి తిరుమల, మారంపెల్లి అమ్మాయి పలు అనారోగ్య కారణాల వలన ఇటీవల మృతి చెందగా విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదివారం మృతుల కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నిశాంత్ రెడ్డి రాపల్లి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు బుర్ర భూమయ్య, ఉపాధ్యక్షులు కొక్కుల జలేందర్ ,నాయకులు నక్క గంగరాజం, మారంపెల్లి అర్జున్ , గడుగు విజయ,మాజీ సర్పంచులు నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## ఎంపీ అరవింద్ ధర్మపురి పుట్టిన రోజు సెలబ్రేషన్



**ఇబ్రహీంపట్నం ఆగస్టు 25 (ప్రజామంటలు):** ఇబ్రహీంపట్నం మండలంలో అరవింద్ ధర్మపురి బర్తడే సెలబ్రేషన్ కార్యక్రమం నిర్వహించడం అయింది. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షుడు బాయి లింగారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యుడు శ్రీధర్ రెడ్డి, రైతు నాయకుడు బద్దం శ్రీనివాస్ రెడ్డి, మండల జనరల్ సెక్రెటరీ పంటంగి వెంకటేష్, ఉపాధ్యక్షుడు మహేందర్, జంగిలి నరసయ్య, మణిరాజ్, రామగిరి శ్యామ్, జంగిల్ రాజన్న, బిజెపి నాయకులు పాల్గొనడం జరిగింది.

# సేవా భారతి సేవలు మరింత విస్తరించాలి

## వాల్మీకి ఆవాస భవన ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ అడ్లూరి, ఎంపీ అరవింద్



**జగిత్యాల ఆగస్ట్ 25 (ప్రజామంటలు):** అఖిల భారత స్థాయిలో సేవా భారతి సంస్థ సేవలు మరింత విస్తరించాలని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ లు అన్నారు. సేవా భారతి ఆధ్వర్యంలో ధరూర్ క్యాంపులో నిర్వహిస్తున్న వాల్మీకి ఆవాస నూతన భవన ప్రారంభోత్సవ కార్యక్రమం ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్, ఎంపీ ధర్మపురి అరవింద్, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి- లక్ష్మణ్, సేవా భారతి అఖిలభారత అధ్యక్షులు పన్నాలాల్ బన్సాలి తదితరులు హాజరై నూతన భవనాన్ని ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్, ఎంపీ ధర్మపురి అరవింద్ లు మాట్లాడుతూ.... దేశవ్యాప్తంగా సేవా భారతి చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. గ్రామీణ నిరుపేద విద్యార్థులను ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దేందుకు గత 32 సంవత్సరాలుగా వాల్మీకి ఆవాస నిర్వాహకులు చేస్తున్న కృషి ప్రశంసనీయమన్నారు. చదువుతోపాటు ఉత్తమ విలువలు, క్రమశిక్షణ, దేశభక్తి లాంటి గొప్ప గుణాలను విద్యార్థుల్లో పెంపొందించేందుకు వాల్మీకి ఆవాసం కృషి చేస్తుందన్నారు. భవిష్యత్తులో సేవా భారతి చేపట్టబోయే ఏ కార్యక్రమానికైన తమ పూర్తి సహకారం ఉంటుందన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ.... సేవా భారతి ద్వారా నిర్వహిస్తున్న వాల్మీకి ఆవాసం ఎంతోమంది నిరాశ్రయ బాలలకు అండగా నిలిచి, వారిని ఉత్తమ పౌరులుగా తీర్చి దిద్దుతున్నారన్నారు. ఆవాస విద్యాలయానికి తన వంతు సహకారాన్ని అందిస్తానని తెలిపారు. ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ గీతా విద్యాలయం,వాల్మీకి ఆవాసం తో తనకు, తన కుటుంబానికి ప్రత్యేక అనుబంధం ఉందన్నారు. 32 సంవత్సరాల క్రితం వాల్మీకి ఆవాసాన్ని ప్రారంభించినప్పుడు ఒక విద్యార్థిని దత్తత తీసుకొని సహకరించానని తెలిపారు. తాను రాజకీయాల్లోకి రాక మునుపు నుండి సేవా కార్యక్రమాలలోనే ఉన్నానని, సేవా భారతి చేపట్టిన కార్యక్రమాల్లో సైతం పాల్గొన్నానని తెలిపారు. గతంలో ఒరిస్సాలో తుఫాను సంభవించి నప్పుడు సేవా భారతి ఆధ్వర్యంలో జగిత్యాల నుండి ఒరిస్సా వెళ్లి ఉచిత సేవలందించిన డాక్టర్ల బృందం లో తాను కూడా సభ్యుడిగా ఉన్నానని గుర్తు చేశారు. వాల్మీకి ఆవాసానికి ఎలాంటి అవసరం వచ్చిన తాను సహకరిస్తానని తెలిపారు. సేవా భారతి అఖిలభారత అధ్యక్షులు పన్నాలాల్ బన్సాలి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 1,50,000 సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని దేశంలోని ఆరు లక్షల గ్రామాలకు సేవా కార్యక్రమాలను మరింత విస్తరించేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. ఆర్ఎస్ఎస్ క్షేత్ర సేవ ప్రముఖ్ ఎక్కా చంద్రశేఖర్ జీ మాట్లాడుతూ వాల్మీకి ఆవాసం కేంద్రంగా మరిన్ని సేవా కార్యక్రమాలను నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం ఉన్న నూతన భవనం 200 మంది విద్యార్థులకు సరిపోయే విధంగా ఉన్నందున ఈ భవనంలోనే గ్రామీణ నిరుద్యోగ యువతకు ఉపాధి నైపుణ్య శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల కోసం అత్యాధునికమైన సంచార వైజ్ఞానిక ప్రదర్శనశాల తో పాటు కిషోర బాలికలకు వికాస శిబిరాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. రోజురోజుకు దేశంలో విస్తరిస్తున్న డ్రగ్ మాఫియాను అరికట్టేందుకు విద్యార్థులకు, యువతకు అవగాహన కల్పించడంతో పాటు పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేస్తామన్నారు. ఏ సేవా కార్యక్రమానికైనా దాతల సహకారంతో పాటు సమయం ఇచ్చే కార్యకర్తల అవసరం కూడా ఉంటుందని ఆ దిశగా సమాజం ఆలోచించాలని సూచించారు. సేవా భారతి రాష్ట్ర కార్యదర్శి రామ్మూర్తి, మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి-లక్ష్మణ్, వేణుగోపాలచార్య కౌశిక, కౌన్సిలర్ రాజకుమార్ లు ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆవాస భవన నిర్మాణానికి సహకరించిన దాతలను ముఖ్య అతిధులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆవాస విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. ఈ కార్యక్రమంలో ఆవాస కమిటీ సభ్యులు డాక్టర్ భీమనాత్ని శంకర్, జీడిగే పురుషోత్తం, మదన్ మోహన్ రావు, టీవీ సూర్యం, అశోక్ రావు, సంపూర్ణ చారి, మధుకర్, శ్రీనివాస్, ,మల్లారెడ్డి, సురేష్, కైలాసం, ఆవాస ప్రముఖ్ మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## రేడియో శ్రోతలకు ఘన సన్మానం



**మదర్ ఫౌండేషన్ అధ్యక్షులు మోటె చిరంజీవి**

**మదర్ ఫౌండేషన్ సేవలు అభినందనీయం**

**కుసుమ లింగమూర్తి**

ఈ ఆధునిక కాలంలో రేడియో విని ఆనందించేటువంటి శ్రోతలు ఉండటం అభినందనీయమని మదర్ ఫౌండేషన్ అధ్యక్షులు మోటె చిరంజీవి అన్నారు. ఈ సందర్భంగా వరంగల్ కాశిబుగ్గలోని మదర్ ఫౌండేషన్ కార్యాలయంలో మదర్ థెరిసా జయంతి సందర్భంగా రేడియో శ్రోతలను కార్యక్రమ ముఖ్య అతిథి మదర్ ఫౌండేషన్ అధ్యక్షులు మోటె చిరంజీవి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ గత 15 సంవత్సరాల నుండి వివిధ రంగాలలో ప్రతిభ కనబరిచిన వారికి అనేక అవార్డులు ఇస్తూ ప్రోత్సహిస్తున్న ఏకైక స్వచ్ఛంద సంస్థ మదర్ ఫౌండేషన్ అని అన్నారు. ఈ సంవత్సరం మదర్ థెరిసా జయంతి సందర్భంగా శ్రోతలను సన్మానించడం జరిగిందని, వివిధ ప్రాంతాల నుంచి, వివిధ జిల్లాల నుంచి కూడా శ్రోతలు వచ్చి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారని తెలిపారు. మదర్ ఫౌండేషన్ సంగీత, సాహిత్య, సామాజిక, స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులకు, డాక్టర్లకు, లాయర్లకు, సినీ కళాకారులకు, వివిధ స్వచ్ఛంద సంస్థల సేవా ప్రతినిధులకు అనేక అవార్డులు ఇస్తూ ప్రోత్సహిస్తుందని అన్నారు. గత 40 సంవత్సరాల నుండి ఇప్పటికీ కూడా రేడియో నే వింటూ ఆ కార్యక్రమాలకు వారి యొక్క అభిప్రాయాలను ఉత్తరాల ద్వారా తెలుపుతూ వారి స్వ భిమానాన్ని చాటుతున్నటువంటి రేడియో శ్రోతలు ఉండడం, కొన్ని సంవత్సరాల కిందటే వారు ఒక అసోసియేషన్ గా ఏర్పడడం గర్వించదగ్గ విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిధి అలయన్స్ క్లబ్ సౌత్ ఇండియా మల్టిపుల్ జాయింట్ సెక్రెటరీ మరియు ఇంటర్నేషనల్ కమిటీ చైర్మన్ కుసుమ లింగమూర్తి మాట్లాడుతూ మదర్ ఫౌండేషన్ సేవలు అద్భుతమని అన్నారు. ఆకాశవాణి పై మక్కువతో ఒక శ్రోత తన చేతి పైన ఆకాశవాణి పచ్చబొట్టు వేసుకోవడం కూడా గర్వించదగ్గ విషయమని అన్నారు. వీరిని గుర్తించి సన్మానించినటువంటి మదర్ ఫౌండేషన్ అధ్యక్షులు మోటె చిరంజీవిని అభినందించారు. ఈ కార్యక్రమంలో మదర్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి తులసి, రేడియో శ్రోతల సంఘం అధ్యక్షులు గోనె రవి, ప్రధాన కార్యదర్శి అమరేందర్, శ్రోతలు దాసి రామచంద్రం,గట్ల వెంకటేష్, గంగు మహేందర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## బీసీల ఆశాజ్యోతి బిందేశ్వరి ప్రసాద్ మండల్



**భీమదేవరపల్లి ఆగస్ట్ 25 (ప్రజామంటలు):** భారతదేశంలోని వెనుకబడిన తరగతుల ఆశాజ్యోతి బీసీ రిజర్వేషన్ల పితామహులు, సంఘసంస్కర్త, బిందేశ్వరి ప్రసాద్ మండల్ 106 వ, జయంతి వేడుకలు ముల్కనూర్ అంబేద్కర్ కూడలిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎదులాపురం తిరుపతి మాట్లాడుతూ, 1918 ఆగస్టు 25వ తేదీన బీహార్ రాష్ట్రంలోని సంపన్న యాదవ జమీందారు కుటుంబంలో జన్మించినప్పటికీ ఉన్నత చదువులు చదివి, బడుగు బలహీన వర్గాల జీవితాలలో వెలుగులు నింపాలని అప్పుడున్నటువంటి ఆధిపత్య ప్రభుత్వాలపై రాజ్యాంగబద్ధంగా బీసీలకు రావలసిన రిజర్వేషన్లు ఇవ్వాలని 1952 లో బీహార్ శాసనసభకు, పార్లమెంటుకు ఎన్నికై బీహార్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా పదవిని అలంకరించి, జీవితాంతం వెనుకబడిన తరగతులకు కేంద్ర ప్రభుత్వంలో 27% రిజర్వేషన్లను సాధించిన పితామహుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి వంగ రవీందర్, దేగల సారయ్య , కొలుగూరి రాజు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిదురాల సరూప, ఆదరి రవీందర్, ఉసకోయిల ప్రకాష్, శనిగరపు సదానందం, మాట్ల వెంకటస్వామి, రేణికుంట్ల బిక్షపతి, కండె సుధాకర్, గజ్జల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ముల్కనూర్ సొసైటీ సభ్యులకు ప్రోత్సాహక బహుమతులు

### 2008-2023 వరకు ఒక కోటి ఒక లక్ష 43,500 రూ.ల పంపిణీ



**భీమదేవరపల్లి ఆగస్టు 25 (ప్రజామంటలు):** మండలంలోని ముల్కనూర్ సహకార గ్రామీణ పరపతి, మార్కెటింగ్ సొసైటి లిమిటెడ్ ఆధ్వర్యంలో సంఘ అధ్యక్షులు అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి చేతుల మీదుగా ఆదివారం సంఘ సభ్యుల పిల్లలకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఇందులో భాగంగా ఎంసెట్ - 2023 మొదటి సంవత్సరము విద్యార్థిని, విద్యార్థులకు (మెడిసిన్, డెంటల్, ఫార్మా-డి - రూ.20,000 ఇంజనీరింగ్, బీఫార్మసీ, బి.ఎస్.సి అగ్రికల్చర్/ హార్టికల్చర్/ నర్సింగ్ రూ.15,000), 82 మందికి రూ.12,50,000ల ప్రోత్సాహక బహుమతులు పంపిణీ చేశారు. ఈ ప్రోత్సాహక బహుమతుల పంపిణీ కార్యక్రమాన్ని 2008 లో ప్రారంభించి, 2023 వరకు - 1218 విద్యార్థిని, విద్యార్థులకు ఇప్పటి వరకు రూ.1,01,43,500లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమములో సంఘ జనరల్ మేనేజర్ రాంరెడ్డి, సంఘ ఉపాధ్యక్షులు కడారి ఆదాం, సంఘ కార్యవర్గ సభ్యులు కంకల భాగ్య, కూన కనుకయ్య, మారుపాటి జయపాల్ రెడ్డి, అంబాల రాములు, గజ్జి వీరయ్య, బేల కనుకమ్మ, కంది రవిందర్ రెడ్డి, ఈర్ల మూగయ్య, కర్రె మహేందర్, మంద శ్రీనివాస్, చెవ్వల్ల బుచ్చయ్య, గుగ్లోతు బాషు, బొల్లపెల్లి వీరన్న మరియు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## డాక్టరేట్ పట్టా పొందిన చాడ సంపత్ రెడ్డిని సత్కరించిన

### బీజేపీ కరీంనగర్ జిల్లా అధికార ప్రతినిధి పొన్నం శ్రీనివాస్



**చిగురుమామిడి ఆగస్ట్ 25 (ప్రజామంటలు):** చిగురుమామిడి మండలం రేకొండ గ్రామానికి చెందిన చాడ కమల- భూపతిరెడ్డి ల కుమారుడైన చాడ సంపత్ రెడ్డి ఇటీవల కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ సెక్యూర్ ఎనర్జీ ఎఫిషియంట్ రూటింగ్ టెక్నిక్స్ ఫర్ లార్జ్ స్కేల్ వైర్లెస్ సెన్సార్ నెట్వర్క్ విత్ మల్టిపుల్ సిల్క్ నోట్స్.పై పీహెచ్.డీ పూర్తిచేసి జె.ఎన్.టి.యు. యూనివర్సిటీ నుండి డాక్టరేట్ పట్టా అందుకున్నటువంటి చాడ సంపత్ రెడ్డి ని మరియు వారి నాన్న భూపతిరెడ్డి ని వారి స్వగ్రామం రేకొండలో బీజేపీ 135 బూత్ అధ్యక్షులు దాసరి సాగర్ రెడ్డి మరియు 133 బూత్ అధ్యక్షులు వడ్ల వెంకటస్వామి మరియు 134 కాల్వల సంపత్ రెడ్డి-గోపగాని శ్రీనివాస్ గౌడ్ మరియు తమ్మిశెట్టి విజయ్ ఆధ్వర్యంలో శాలువాతో %ద% పూలమాలతో సత్కరించిన బీజేపీ కరీంనగర్ జిల్లా అధికార ప్రతినిధి పొన్నం శ్రీనివాస్ , వీరు మాట్లాడుతూ రేకొండ గ్రామానికే వన్నె తీసుకొచ్చినటువంటి సంపత్ రెడ్డి మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మనస్ఫూర్తిగా అభినందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు మరియు పీచుపల్లె గ్రామ తాజా మాజీ ఉపసర్పంచ్ బుద్ధర్తి మహేందర్ బీజేవైఎం ఉపాధ్యక్షులు బొల్లి రమేష్, చిగురుమామిడి 138 బూత్ అధ్యక్షులు బొల్లి సాయికుమార్, ముడికే భాను, మార్పాక అవినాష్ మరియు తదితరులు పాల్గొన్నారు.